

# శాపగ్రస్తుడు

"శాపం విచిత్రమైంది. అది మనం వూహించని పరిణామాలకు దారి తీస్తుంటుంది" అన్నారు పంతులుగారు.

ఆ వూరు నాకు కొత్త. మళ్ళీ మళ్ళీ వెళ్ళవలసిన వూరుకూడా కాదు. పల్లె, పట్నంకాని పేటకొంప. ఉన్న రెండువందల యిండ్లు ఒక తీరూ తెన్నూ లేక చెల్లాచెదురుగా ఉన్నాయి. పంతులుగారితో పనివుండి ఆ వూరు వెళ్ళవలసి వచ్చింది. బస్సు తప్పిపోవడంచేత ఆ రాత్రి అక్కడే వుండిపోవడంతటస్థించింది. పొలాలపైన తిరిగి వచ్చి లేత వెన్నెల్లో వూరి మధ్యగా వున్న రావి చెట్టు రచ్చపైన కూచున్నాం. రచ్చకెదురుగా దూలాలు విరిగి, పైకప్పు కూలి అంతర్భాగంలో ఉమ్మెత్తలు వికానికి బలిసిపోతుండగా బాగా పాడుబడి పోయిన యింటిని చూస్తూ పంతులుగారు వుపోద్ఘాతంలా పై రెండు మాటలూ అన్నారు.

"ఇది బాగా బ్రతికిన యిల్లు. ఒకప్పుడు సీతారామయ్యకంటే మా వూళ్ళో సుఖపురుషుడు లేడు." అని అక్కడ రెండు క్షణాలు ఆగి "అతడి సంసార మిలా చితికిపోవడానికి ఒక్కొక్కరూ ఒక్కొక్క కారణం చెబుతారు. ఒకరు కర్మ అంటారు. మరొకరు సీతారామయ్య అసమర్థత అంటారు. ఇంకొకరు ఇంకొకటంటారు" అన్నారు పంతులుగారు!

"మరి మీ రేమంటారు?" అన్నాను.

పంతులుగారు తన మాటకు తిరుగులేనంత ధాటీగా "శాపఫలం" అన్నారు.

మరి కొంచెం వివరంగా చెప్పకపోతే గ్రహించలేనని నా ముఖ కవళికలను బట్టి గ్రహించారేమో పంతులుగారు "శాప మేమిటి? అది ఫలించడ మేమిటి అనే గదూ నీ సందేహం! ఒలా అనుకోకూడదబ్బాయ్! మాటకి కోటికి ఒక్కరుంటారు. వాళ్ళ మాట వేద వాక్కుల్లా జరిగి పోతుంటుంది" అన్నారు.

"అలాంటివా రెవరైనా మీ ఎరుకలో ఉన్నారాండీ?" అని నా సంశయాన్ని కాస్త బయటపెట్టాను.

"ఎందుకు లేరు! నా కొక ఆడ మనిషిని తెలుసు. ఆవిడ సీతారామయ్య మొదటి భార్య. సీతారామయ్య వయస్సుతో నా కంటే పదేళ్ళు పెద్ద. అతడి పెళ్ళి మా నాన్నగారి ఆధ్వర్యం క్రింద జరిగింది. పీటల మీద దంపతుల్ని చూచిన వాళ్ళలో "అబ్బ! ఏం ఈడూజోడూ అని ముక్కుమీద వ్రేలువేసుకోనివాళ్ళు లేరు. పెండ్లయిన ఏడాదికే సీతారామయ్య ఈ మేడ కట్టించాడు. అతడికి శుక్ర మహర్దశ జరిగింది. మంచివాళ్ళు ఎంతో కాలం బ్రతకరు. ఆ యిల్లాలు చనిపోయింది. అంతటితో ఈ యింటికి ప్రేతకళ పట్టుకుంది."

"శాపం సంగతి సెలవివ్వారు కారు" అన్నాను.

"అదే చెప్పబోతున్నాను. స్వతహాగా సీతారామయ్య బంగారంలాంటి మనిషి. బంగారానికి తావి అబ్బినట్టు అతడికి అనుకూలవతైన భార్య దొరికింది. ఐదారేళ్ళపాటు వాళ్ళ సంసారం ఎలాటి ఒడుదుడుకులూ లేకుండా సాఫీగా సాగిపోయింది. ఆ అయిదారేళ్ళలో తాయారమ్మకు ముగ్గురు బిడ్డలు కలిగారు. ముగ్గురూ ఆడబిడ్డలే!"

"అలాగా!" అన్నాను.

"అలాగా అని నువ్వు చప్పగా చెబుతున్నావు. చిక్కంతా అక్కడే వచ్చింది. సీతారామయ్య నాలుగో సారైనా మగ బిడ్డ కలగడా అనుకున్నాడు. ఊహూ! మళ్ళీ ఆడబిడ్డే! ఐదోసారి వేచి చూచాడు. మళ్ళీ..."

"ఆడబిడ్డే నన్నమాట" అనేశాను అప్రయత్నంగా. వింటున్న నాకే భయం వేసింది. ఇక సీతారామయ్యకు మనోవేదన కలిగి వుండడంలో ఆశ్చర్యమేముంది?

"సీతారామయ్య అప్పటినుంచి భార్యపట్ల నిరాదరణగా ప్రవర్తింపసాగేడు. ఆరోసారి మళ్ళీ తాయారమ్మ గర్భవతయింది. సీతారామయ్య గుండెల్ని గుప్పెట్లో పెట్టుకున్నాడు. ఈ సారైనా మగ బిడ్డ కలుగక పోతే తన బ్రతుకు వృథా అనుకున్నాడు. కానీ మనుషులు అనుకోడంలో ఏముంది? భగవంతుడు మరో విధంగా అనుకున్నాడు. ఆరోసారి కూడా ఆడబిడ్డే!

"సీతారామయ్య భార్యపైని ఆగ్రహంతో వుచితానుచితాలు విస్మరించాడు. జరిగిందంతా అతడికి భార్య స్వయంకృతాపరాధంలా తోచింది. ఆడబిడ్డ అని మంత్రసాని చెప్పగానే అతడు యింటో నుంచి బయటకు వెళ్ళిపోయాడు. ఎక్కడెక్కడో తిరిగి తిరిగి సాయంత్రానికి యింటికి వచ్చాడు. వచ్చినవాడు భార్యను పలకరించలేదు. ఉన్నదా, పోయిందా అని పురుటి గదివైపు వెళ్ళి చూడలేదు. భార్య ఎవరితోనో చెప్పి పంపింది. అతడు రాను పొమ్మన్నాడు. ఆవిడ వలవలా ఏడ్చింది. గుండె చెరువయ్యేటట్టు ఏడ్చింది. ఈ వ్యసనానికి తోడూ ఆమెకు ఒళ్ళు నలతబారి జ్వరం ముమ్మరంగా తగిలింది. అయినా సీతారామయ్య మెత్తబడలేదు. తన కేమీ పట్టనట్టు వ్యాపార నిమిత్తం ఏ ఒంగోలో నెల్లూరో వెళ్ళిపోయాడు.

"ఇంకేముంది బాలింతరాలి పట్ల నిరాదరణ చూపితే ఏమవుతుంది. ఆవిడకు జన్ని తగిలింది. సీతారామయ్యకు జాబులపైన జాబులు వెళ్ళాయి. తాయారమ్మ జన్నిలో వుండి వుండి కలవరింపసాగింది. అంతటి కలవరంలోనూ ఆమెకు భర్తపైన జ్ఞాపకం తప్పిపోలేదు. ఐదు నిమిషాల కొకసారి "రాలేదూ! ఇంకా రాలేదూ!"

జరిగిపోయింది. తన కాపురం నిలువుంగా కూలిపోయింది. నవ్వుతూ, నవ్వుతూ మంగళ సూత్రాన్ని కోల్పోయి మేనుకుని తరతరాలు సమసిపోయింది. విశ్రాంతి చెందినట్టు పైకి కన్నులు నంత చూస్తూ, "అనుభవిస్తాడు, అనుభవిస్తాడు" అనుకుంది. పరిస్థితి ప్రమాదకరమైన తర్వాత సీతారామయ్యకు వైర్ వెళ్ళింది. కానీ అతడు తిరిగి వచ్చేసరికే బిడ్డతో సహా ఆ తల్లి పరలోకం చేరుకుంది."

పంతులుగారు మౌనంగా కూచున్నారు. ఆయన వింటూ మాట్లాడక పోవడం చేత "భార్య పోయిందన్న చింతతో సీతారామయ్య సంసారాన్ని గురించి పట్టించుకోడం మానివేశాడనుకుంటాను. అందుకే యీ యింటికీ దుర్గతి పట్టి వుంటుంది" అన్నాను తరువాయి కథను వూహించడానికి ప్రయత్నిస్తూ.

"లేదు, లేదు. కథ యింకొక విధంగా జరిగింది." అంటూ మళ్ళీ ప్రారంభించారు పంతులుగారు.

✦ ✦ ✦

సీతారామయ్యది నిండైన జీవితం. అలాగని అది నిరంతర వసంత శోభతో చెన్నులొలికే వుద్యానవన మేమీ కాదు. పోలికకోసం కష్టార్థి పడే టట్టయితే అతని జీవితాన్ని మిట్ట పల్లాల పీఠభూమితో పోల్చవచ్చు. అతడు సుఖించాడు. దుఃఖించాడు. కానీ అతని సుఖ దుఃఖాల కొక ప్రత్యేకత వుంది. సుఖించినప్పుడు అతడికి తను నివసిస్తున్న భూలోకం స్వర్గధామంకంటె ఒక మెట్టు పైన వున్నట్టు గోచరించింది. దుఃఖ సమయాల్లో అతడికి తన బ్రతుకు యమలోకపు పాపకూపాల్లో కత్తుల బోనుల్లో పడి మగ్గి నూచస్మై పోతున్నట్టు అనిపించింది.

సీతారామయ్య ఒకటికి రెండు పెళ్ళిళ్ళు చేసుకున్నాడు. ఊళ్ళో ఒక పెద్ద మేడ కట్టించుకున్నాడు. ఏటి గట్టున పదెకరాల మాగణీ సంపాదించాడు. అతని సంతాన సౌభాగ్యం చెప్పుకోదగ్గది! ఈ విషయంలో మట్టుకు సీతారామయ్యను అదృష్టవంతుడే నని చెప్పుకోవాలి. ఎందుకంటే అతడి సంతానంలో సగానికి సగం మంది అతడి కళ్ళ ఎదుటే శాశ్వతంగా కళ్ళు మూసుకున్నారు. పోయిన వారు పోనూ అయిదు మంది కొడుకులు నలుగురు కూతుళ్ళు మాత్రం అతడికి మిగిలారు!

అలాటి సీతారామయ్య ఒకానొక నాటి అర్ధరాత్రి వేళ ఇంటిలోనుంచి పారిపోయాడంటే వినడానికి విస్మయావహంగానే వుంటుంది!

పారిపోక ఏం చేస్తాడు సీతారామయ్య! అతడి మనోవీధిలో మాటిమాటికీ ప్రత్యక్షమౌతున్న భీకర దృశ్యం అలాటిది! తన కొడుకులు దుర్మార్గులన్న మాట నిజమే! కానీ ఎంతటి దుర్మార్గులైనా వాళ్ళింతటి దురాగతానికి పూనుకుంటారని మాత్రం తను అనుకోలేదు.

నడుస్తున్న సీతారామయ్య కాలికి ఒక ముల్లు గుచ్చుకుంది. వంగి ముల్లు తీసుకోబోతూ అతడు కాళ్ళల్లో బలం లేక దబేలున క్రింద కూలబడ్డాడు. ఆ పడడంతో అతని మోచేతి కొక రాయి తగిలింది. నొప్పితో సీతారామయ్య గట్టిగా కళ్ళు మూసుకున్నాడు. మూసుకున్న అతడి కళ్లకు యింటిలో నుంచి బైటపడే ఎంగిలాకు పైన బడి నాలుగు ముక్కలుగా చింపుకునే బిచ్చగాళ్లలా తన జీవితాన్ని చిన్నాభిన్నం చేసి వేసిన వాళ్ళు ఒక్కొక్కరుగా ప్రత్యక్షం కాసాగారు. వాళ్ల మధ్యలోనుంచి అప్పు డప్పుడు తల వంచుకుని, కన్నీరు కారుస్తున్న తాయారమ్మ కనిపించసాగింది.

ఆమె సాన్నిధ్యంలో సీతారామయ్యకు మండుటెండలు సైత వెన్నెలలా కనిపించాయి.

ఆమె సముఖంలో సీతారామయ్య ప్రణయ సామ్రాజ్యం తాలూకు దివ్యానందాను భూతుల్ని మూల ముట్టంగా దోచుకున్నారు.

తాయారమ్మ హృదయం అమృత కలశం!

ఆ అమృత కలశాన్ని తాయారమ్మ భర్త పెదాల చెంత వుంచి తన నూరేళ్ల నిండు జీవిత మనే పంద గులాబీల అందాల హారంతో అతని కంఠ సీమను అలంకరించింది.

సీతారామయ్య అమృత కలశాన్ని చేతికి తీసుకున్నాడు. త్రాగినంత వరకూ త్రాగాడు. మిగతా ఒలక బోశాడు.

తనకు నచ్చినంత వరకూ పూలదండను మెడలో వేసుకున్నాడు. ఆ తర్వాత హారాన్ని త్రెంచి, పువ్వుల్ని చిదిమి రేకుల్ని మట్టిలో పారబోశాడు.

తాయారమ్మ మరణా నంతరం మూడు నెలలకే సీతారామయ్య మళీ పెళ్లి చేసుకున్నాడు.

సీతారామయ్య రెండో భార్య సుందరమ్మ కలవారి యింటి ఆడపడుచు. నిజాని కామెను భరించడానికి కావలసిన ఆర్థిక సత్తా సీతారామయ్యకు లేదు. ఆమె కాపురానికి వచ్చిన మూడు నెలలకే సీతారామయ్య తను ఘోరమైన తప్పిదం చేసినట్టు గ్రహించాడు. ఆమె రూపాయల్ని, చిల్ల పెంకుల్ని సమ దృష్టితో చూస్తుంది. ఊరి చుట్టూ కుండపెంకుల దిబ్బలైతే వున్నాయిగానీ, అన్ని రూపాయలూ సీతారామయ్య యింట్లో లేవు.

పెళ్లాయి బంధువు లందరూ వెళ్ళిపోయిన తర్వాత సీతారామయ్య ఒకనాటి మిట్ట మధ్యాహ్నం పొలం నుంచీ అలసి సొలసి యింటికి వచ్చి "భోజన మైందా సుందరం?" అన్నాడు.

"భోజనమా!" అంటూ విస్మయచకితురాలై పోయింది సుందరమ్మ.

సీతారామయ్య నెమ్మదిగా తెప్పరిల్లుకుని "భోజనమే మరి! ఏం నీకు అన్నం తినే అలవాటు లేదా?" అన్నాడు.

"లేకేం! మా యింట్లో మేము ఉదయం అరుస్నరకే టిఫిన్ తీసుకుంటాం. మధ్యాహ్నం పదకొండు కల్లా భోజనం రెడీ అయిపోతుంది. మళ్లీ సాయంత్రం అయిదింటికల్లా టిఫిన్, రాత్రి ఎనిమిదింటికల్లా భోజనం" అని సుందరమ్మ కొంతసేపు పూరుకుని మళీ ఏదో స్ఫురించినట్టు "అయితే వంటింట్లో కూచుని మసి పూసుకోవలసిన గ్రహచారం మా కెప్పుడూ లేదు. మా యింట్లో వంటక్క వున్నారు. మా అక్కగారి యింట్లో కీమందటి వంటవా డున్నాడు" అంది.

సీతారామయ్యకు నవ్వాలో ఏడవాలో తోచలేదు. తల వంచుకుని "నువ్వు వంట చేస్తే చెయ్! లేకుంటే మానుకో. కానీ ను వ్వొక విషయాన్ని మాత్రం గుర్తించడం మంచిది. వంటలక్కల్ని వుంచుకోవలసినంత తాహతు మనకు లేదు" అంటూ లోపలకు వెళ్ళిపోయాడు.

ఆ రోజు మూడు గంటలకు సుందరమ్మ ఒక విధంగా వంట పూర్తిచేసి పెద్ద విస్తరివేసి సీతారామయ్యకు వడ్డించింది. మొదటి కవళం నోట్లో వేసుకుని సీతారామయ్య భార్యకేసి బిక్కరించి చూస్తూ "మీ వూరు సముద్రానికి దగ్గరుంది కదూ! ఉప్పు మీకు చాలా చవకగా దొరుకుతుందిలాగుంది" అన్నాడు.

"ఏం! ఉప్పు ఎక్కువైందా?" అంది సుందరమ్మ.

"ఉప్పు ఎక్కువ కావడం వేరు. కూర ఉప్పు కషాయంలా వుండడం వేరు. ఈ కూర రెండో రకానికి చెందింది" అన్నాడు సీతారామయ్య కూరతో కలిపిన అన్నాన్ని పక్కకు తోస్తూ.

"ఏం చేయమంటారు? చేసే అలవాటు లేదుమరి" అంది సుందరమ్మ.

"ఆ సంగతే నువ్వు ఇదే చెప్పాలా? ఇప్పు డీ వంటకా లున్న తరవా చూస్తూంటే తెలియడంలా! సుందరం! నెలకు అయిదో పదో పోతే పోయింది. మనం వంటలక్కనే పెట్టుకుందాం" అన్నాడు సీతారామయ్య.

సుందరమ్మ విజయగర్వంతో ముఖం ప్రక్కకు త్రిప్పుకుని మెల్లగా నవ్వుకుంది.

సీతారామయ్య చెయ్యి కడుక్కుంటూ "అయితే సుందరం! నువ్వు వంట చెయ్యవు. మంచిది. కానీ యింకేం చేస్తావు?" అన్నాడు అదొక పెద్ద సందేహంలా!

"నా కన్నీ తెలుసు. చదువుకుంటాను. లేసు అల్లుతాను. అంతెందుకు! మా నాన్నగారు పొలాల పైకీ, వ్యాపారానికీ వెళ్లిపోతే యింటి విషయాలన్నీ మా అమ్మే చూసుకుంటుంది. నాన్నగారు తెస్తారు. ఇస్తారు. అంతే! దాపడమూ, మళ్లీ ఎప్పుడైనా కావలిస్తే యివ్వడమూ మా అమ్మే చేస్తుంది" అంది సుందరమ్మ.

ఆ దెబ్బతో సీతారామయ్య యినప్పెట్టె తాళం చెవులు తనకు సమర్పించుకుంటాడని సుందరమ్మ సుదీర్ఘ దృష్టితో అంచనా వేసుకుంది.

కానీ సీతారామయ్య భార్యవైపు అదో రకంగా చూస్తూ "అబ్బో, అలాటి బాదరబందీ నీ కెందుకు సుందరం? నే నున్న దెందుకు, మన కున్న డబ్బును కాస్తా దాచిపెట్టుకోడానికి కాకపోతే! అంతగా నీ కేమైనా కావలిస్తే చెప్పు. నేను కొనిస్తాను" అంటూ లోపలకు వెళ్ళిపోయాడు.

వంటలక్కను నియమించుకోడంతో ఈ సమస్య పరిష్కార మవుతుందనుకోడంతో కూడా సీతారామయ్య పొరబడ్డాడు. ఒకరోజు ఉదయం తన గదిలో కూచుని ఏవో లెక్కలు చూసుకుంటుండగా ద్వారం దగ్గరకొచ్చి సుందరమ్మ "నా కొక చీర కావాలి" అంది.

## పెట్టుబడి

(24 వ పేజీ తరువాయి)

"ఎక్కడ నుంచి వచ్చావు నాన్నా" అన్నాడు సూర్యం.

"ఏమి పని?" అన్నాడు సీతారామయ్య.

"డబ్బు కావాలి."

"డబ్బా! ఎక్కడుంది?"

"అదే! అది ఎక్కడుందో నువ్వే చెప్పాలి"

సీతారామయ్య ఒక్క క్షణం ఆలోచించి "డబ్బు బ్యాంకులో వుంటుంది. కష్టం చేయకుండా దొరకదు" అన్నాడు.

సూర్యం వంగి వంగి "నాన్నా! మాకు డబ్బు కావాలి. డబ్బు నీ దగ్గర వుంది. ఎక్కడ దాచావో చెప్పు" అన్నాడు.

"ఊ! త్వరగా" వేగిరపడ్డాడు చంద్రం.

"డబ్బు నా దగ్గర లేదు" అన్నాడు సీతారామయ్య.

సూర్యం కాడికా తెలి మంచంపై నఁబెట్టి చూస్తూ "ఈ రాత్రికి మా ప్రాణమే నీకు దక్కుతుంది. నీ దగ్గర డబ్బు వుందని మేము నమ్ముతాము. చెప్పడంలేదు. లోకమంతా అదే చెబుతోంది. నువ్వు నీవు మాకు డబ్బు ఇవ్వవలెను" అన్నాడు.

"లేకుంటే కళ్ళు చెయిటిపెట్టి వాతలు తీస్తామా?" అని ఆక్రోశించాడు సీతారామయ్య.

"అంతపని జరిగేదాకా డబ్బు ఎక్కడ పెట్టావో చెప్పు" అంటూ చంద్రం అడుగుతున్నాడు.

సీతారామయ్య హఠాత్తుగా "మీరు నా కడుపున పుట్టారు. ఈ ఇంటిలో వెలిగే దీపాలు. మీకు దేవుడు......" అని ఉద్రేకంలో మరి మాటాడలేక విలవిలలాడిపోయాడు. అన్నదమ్ములు అప్పటికే అతని కోర్కె కనుక వేసి అతనిపై నిద్ర వెళ్ళి బయటకు వెళ్ళిపోయారు.

సీతారామయ్య బాగా ఆలోచించినమీదట ఆ రాత్రి పది గంటలప్పుడు మెల్లగా తలుపులు తెరుచుకుని చుక్కలు చూపుతున్న చీకటి దారిలో మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ నడవసాగాడు.

✦ ✦ ✦

కథ చెప్పుకుపోతున్నారు పంతులుగారు. "సీతారామయ్య వెళ్ళిపోయిన తర్వాత అతడు దాయింటో ఎక్కడో డబ్బు పాతిపెట్టి వుంటాడన్న నమ్మకంతో అతని కొడుకు లిద్దరూ గునపాలతో యిల్లంతా త్రవ్వేశారు. డబ్బు దొరకలేదుగానీ, గోడలు బీటలువేసి రెండు దూలాలు క్రిందకు వంగిపోయాయి. ఆ సంవత్సరం కురిసిన వానల్లో ఆ గోడలు కాస్తా నానికూలిపోయాయి."

పంతులుగారు వేడిగా నిట్టూర్చారు. నిశ్శబ్దం వెన్నెట్లో శిథిల గృహం వృషంగా కనిపిస్తోంది. పండిన గోడల్లో ఉమ్మెత్త పువ్వులు విరిసిన నవ్వుల్లా ద్యోతక మవుతున్నాయి ★

## పంతులుగారు—విజ్ఞానం

(18 వ పేజీ తరువాయి)

గ్లాసులో ఉన్న గాలిని ఇంకో గ్లాసులో పోస్తాను"

అరుణా, మురళీ కూడా రవి పక్కనే చేరేరు.

సూర్యం రెండు గాజు గ్లాసులు తీసుకుని పెరట్లోకి వెళ్ళేడు.

గచ్చు తొట్టి నీళ్ళతో నిండి ఉంది. ఒక గ్లాసు నిండా నీళ్ళు నింపి, మూతి నీళ్ళలోనే ఉంచి, తలక్రిందుగా పట్టుకున్నాడు. రెండవ గ్లాసు నీళ్ళు లేకుండా తొట్టిలో మునిగినట్టుగా పట్టుకున్నాడు.

"రెండు గ్లాసులూ చూశారుకదూ? ఒకటి నీళ్ళతోనూ, ఇంకొకటి గాలితోనూ నిండి ఉన్నాయి. మీరు చూస్తూ వుండగా ఈ గ్లాసులో గాలి నీళ్ళ గ్లాసులోకి, ఇందులో ఉన్న నీళ్ళు గాలి ఉన్న గ్లాసులోకి మారుస్తాను"

'చ' అనే గ్లాసును నీటిలో వలికి దించి, రెండవ గ్లాసు మూతికి క్రిందుగా పెట్టి, కొద్దిగా పక్కకి వంచేడు సూర్యం.

'చ' అనే గ్లాసు నుంచి బుడగలు ఒక్కొక్కటిగా రెండవ గ్లాసులోకి వెళ్ళడం మొదలు పెట్టాయి. బుడగలు పైకి వెళ్ళినకొద్దీ 'క' అనే గ్లాసులో నీటి మట్టం మెల్లిగా క్రిందికి దిగింది 'చ' లోకి నీరు ఎక్కింది. త్వరలోనే 'చ' నీటితోనూ, 'క' గాలితోనూ నిండిపోయాయి.

"ఒక గ్లాసులోనుంచి ఇంకో గ్లాసులోకి పైకి వెళుతున్నది ఏమిటి?"

"బుడగలు" అన్నాడు రవి.

"అదే—బుడగలు అంటే?"

"గాలి"

"అయితే గాలి కనిపిస్తోందా?"

నిజమే అనిపించింది రవికి.

నళిని అంత సులభంగా ఒప్పుకో దలుచ లేదు

"అ కనబడేది గాలి కాదు"

"మరి?"

"గాలి చుట్టూ ఉన్న నీటి పొర"

సూర్యం ఒప్పుకోక తప్పింది కాదు.

"గాలిని ఈ విధంగా చూడడంవల్ల తృప్తి లేకపోతే మరో పద్ధతి ఉంది — కంటికి కన బడని గాలిని పట్టుకుని చలబరుచుకుంటూ వెడితే ఒక ఉష్ణోగ్రత దగ్గర గాలి నీరులాగ ద్రవంగా మారి కంటికి కనిపిస్తుంది. ఇంకా చల్ల బరిస్తే మంచుగడ్డలా గట్టి పడిపోతుంది! మాట వరుసకు మంచుగడ్డలాగ అని అన్నాను కాని. దానికి దీనికి చాలా భేదం ఉంది మంచుగడ్డ ముట్టుకుంటే చెప్పు మంటుంది. అంతకన్న ఏ ప్రమాదం లేదు. అదే గడ్డకట్టిన గాలిని ముట్టుకుంటే ముట్టుకున్నంత భాగమూ కోసెయ్య వలసిందే గాలిని గడ్డకట్టించటం గురించి మరోమారు చెప్తాను. ★

## స్త్రీ......

(26 వ పేజీ తరువాయి)

సువిశాలమయ్యింది. ఈ విశాల విశ్వాన్ని గూర్చిన జ్ఞానం నేటి స్త్రీలకు కావాలి. స్త్రీల ఉన్నతాశయం కలిగింపజేసి, పాటల ద్వారా వారికి లోకం పోకడ తెలియచెప్పవలసిన విధి నేటి కవులది. ఆ గేయాలను గానంచేస్తూ అందు లోని సందేశాలను అందుకోవలసిన బాధ్యత నేటి మహిళలది.

నేటి మహిళాలోకానికి మేలుకొలుపులు పాడిన కవిగాయక వైతాళికులు ఎందరో మహానుభావు లున్నారు.

"కొత్త పాటల మేలుకొలుపుకొ క్రొమ్మెరుంగులు చిమ్మటట్టు"గా శ్రీ గురజాడ కవి గుచ్చియిచ్చిన 'ముత్యాల సరాలు' తెలుగు స్త్రీలకు వెలలేని కానుక. వీరి పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, కాసులు కన్యక, మనిషి, దేశభక్తి వంటి గేయాల నుండి స్త్రీలు తెలిసికోవలసింది ఎంతో ఉంది శ్రీ రాయప్రోలువారి జాతీయ గేయాలు, శ్రీ విశ్వనాథవారి కిన్నెరసాని పాటలు, శ్రీ నండూరివారి ఎంకి పాటలు, బసవరాజు, దేవులపల్లి వంటి కవుల భావగీతాలు, శ్రీ దువ్వూరివారి అనుయాయుల ప్రేమ గీతాలు, మరో ప్రపంచం చూపిన మహాకవి శ్రీ శ్రీ అతని మార్గానుయాయి అభ్యుదయ కవుల గేయాలు నా లందర్కీ భావాలు నింపుకొని, నేటి జీవితాన్ని ప్రతిబింబిస్తూ స్త్రీలకు ఉత్తేజాన్ని, చైతన్యాన్ని కలిగిస్తున్నాయి సినిమా రచయితల పాటలు, రేడియో రచయితల గేయాలు అందాకు స్త్రీలలో అనురాగాలొలికిస్తున్న గాన కళాభిరుచిని పెంపొందిస్తున్నాయి.

మగువల మనసులను సుందరంగా మలచ డానికి కవి శిల్పులకు ఉపకరించే గొప్ప సాధనం పాట.

"రాయాలి మన కవులు మధుర గేయాలు
పాడాలి గొంతెత్తి తెలుగు కిన్నెరలు
పొంగాలి ముక్కోటి ఆంధ్ర హృదయాలు
నిండాలి జగతి మన కీర్తి చంద్రికలు" ✦

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, Club House Mount Road, Madras.